RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :307 బుధవారం , మార్చి 04, 2026, పేజీలు -20 వెల :5/-

## ఖమేనీ హత్యపై మౌనమెందుకు

### మోడీ తీరు పై మండిపడ్డ సోనియా గాంధీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బ్జడెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్చిన్నం పై ప్రభుత్వ

- మిగతా2లో

## కలెక్టర్లకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, కార్పొరేటర్లు, మేయర్లు తప్పని సరిగా భాగస్వాములవ్వాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు సీఎం. రైతులకు సోలార్ పంప్ సెట్లు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సభల్లో ప్రజలకు వెల్లడించాలని సీఎం సూచించారు.

- మిగతా2లో



### వేసవి డిమాండ్‌కు అనుగుణంగా


## విద్యుత్ ప్రణాళిక

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.

- మిగతా2లో



## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు.

- మిగతా2లో

## కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో హోలీ కొత్త ఆశలు, విశ్వాసాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరి నడుమ ప్రేమాభిమానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకున్నది అని కేసీఆర్ అన్నారు.

- మిగతా2లో

## సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

### నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంపూర్ణ చందగ్రహణం కారణంగా మంగళవారం ఆలయాలు మూతపడ్డాయి. సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాల తర్వాత మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. చందగ్రహణం కారణంగా

- మిగతా2లో




### ఢిల్లీ కేసులో క్లీన్‌చిట్.. తిరుమల యాత్రకు

## సిద్ధమైన కల్వకుంట్ల కవిత

### 5న అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి
### 6న తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కుల చెల్లింపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా

- మిగతా2లో



### ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల

## మేరకు పని చేయండి

### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం

- మిగతా2లో

## అమెజాన్ డేటా సంటర్ల పై డ్రోన్ దాడి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా- ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగా పశ్చిమా సియా పై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో అక్కడి అమెజాన్ డేటా సెంటర్‌లపై డ్రోన్ దాడులు జరిగినట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ దాడులు నిజమేనని అమెజాన్ వెబ్

- మిగతా2లో



## తెలంగాణలో అప్ప చేయకుండా పూటగడవని స్థితి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల

- మిగతా2లో

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజ్యసభ స్థానాల పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవం తమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు.

- మిగతా2లో



## ఖమేనీ హత్య పై మౌనమెందుకు

-మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

-మొదటిపేజీ తరువాయి

బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. ఈ-మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

## కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు

-మొదటిపేజీ తరువాయి

ప్రజల్లో హోలీ కొత్త ఆశలు, విశ్వాసాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరి నడుమ ప్రేమాభి మానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదా యంలో ప్రత్యేకతను సంతరించుకున్నది అని కేసీఆర్ అన్నారు. ఆకులు రాలే శిశిరం నుంచి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ, ప్రకృతిలో నూతనత్వానికి సూచకంగా హోలీ నిలుస్తుందని కేసీఆర్ తెలిపారు. ఆశలు అడుగంటి ఉన్న తెలంగాణ ప్రజల్లో, కొత్త ఆశలు విశ్వాసాలు తిరిగి పుంజుకోవాలని, ప్రజల నడుమ మరింతగా సహోదరత్వం పెంపొందాలని హోలీ సందర్భంగా కేసీఆర్ ఆకాంక్షించారు.

## అమెజాన్ డేటా సంటర్ల పై డ్రోన్ దాడి

-మొదటిపేజీ తరువాయి

తాజాగా ఈ దాడులు నిజమేనని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ధ్రువీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని తమ రెండు డేటా సెంటర్లను డ్రోన్‌లు నేరుగా ఢీకొట్టాయని అమెజాన్ పేర్కొంది. దీంతో పశ్చిమాసియాలోని కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ సర్వీసుల్లో అంతరాయం కలిగినట్లు తెలిపింది. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలో జరిగిన దాడి వల్ల మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో ఉద్యోగులు ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం గురించి సంస్థ స్పష్టం చేయలేదు. సర్వీసుల పునరుద్ధరణకు తమ సిబ్బంది స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పింది. సర్వీసుల్లో అంతరాయం కారణంగా ప్రభావితమైన వినియోగదారులు కీలకమైన డేటాను బ్యాకప్ చేసుకొని.. ఇతర ప్రాంతాల్లోని అమెజాన్ సర్వీసులకు మారాలని సూచించింది.

## కలెక్టర్లకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. అన్ని సంక్షేమ పథకాలలో ఫేషియల్ రికగ్నిషన్ అమలు చేయాలని.. అనర్హులను తొలగించాలని దిశానిర్దేశం చేశారు. రవాణా శాఖ డేటా పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని.. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. రోడ్ల గుంతల సమాచారం కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయాలన్న సీఎం.. ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్లపై చెత్త డంపింగ్ చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్కూళ్లలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల బిల్లులు ప్రతి నెలా సమయానికి చెల్లించాలన్నారు. నగరాల్లో వర్కింగ్ ఉమెన్స్, బాయ్స్-గర్ల్స్ హాస్టళ్ల నమోదు, పర్యవేక్షణ ఉండాలన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో డ్రగ్స్, గంజాయి వినియోగంపై విద్యాసంస్థలు కఠినంగా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలో సైకాలజిస్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేసి రైతులకు సరైన పంటలపై మార్గదర్శనం ఇవ్వాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. యూరియా యాప్ సులభీకరణ, నానో యూరియా ప్రయోజనాలపై క్షేత్ర స్థాయి ప్రదర్శనలు చేపట్టాలన్నారు. వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు సీఎం. జిల్లాల వారీగా పంటల వైవిధ్యంపై కలెక్టర్లు నివేదికలు సమర్పించాలన్నారు.

# సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

-మొదటిపేజీ తరువాయి

చంద్రగ్రహణం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని దాదాపు ఆలయాలన్నీ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటలకు వరకు మూసివేసారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. చంద్రగ్రహణం కారణంగా దర్శన సమయాల్లో మార్పులు చోటుచేసు కున్నందున, భక్తులు ముందస్తుగా సమాచారం తెలుసుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, సింహాచలం, ద్వారకా తిరుమల అత్యంత ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలతో సహా పలు ఆలయాలు మూసివేశారు. సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా తెలంగాణలోని పలు ప్రముఖ ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. నిర్మల్ జిల్లా బాసర ఆలయాన్ని కూడా మూసివేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఉదయం 6.15 నుంచి సాయంత్రం 7.15 వరకు మూసివేసారు. అనంతరం పుణ్యాహవాచనం, సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు దర్శనం అనుమతిస్తారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు కూడా మూసివేసారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరిచి శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, అనంతరం నిత్యపూజల తర్వాత దర్శనాలు ప్రారంభిస్తారు. ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గ్రహణం కారణంగా మూసి వేసారు. ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల అనంతరం భక్తులకు అనుమతి ఇస్తారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు మూసివేసారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తులు ఆలయ సమయాలను గమనించి దర్శనానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఢిల్లీ కేసులో క్లీన్‌చిట్.. తిరుమల యాత్రకు సిద్ధమైన కల్వకుంట్ల కవిత

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు. ఆమె పర్యటన వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు. అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.

# ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

-మొదటిపేజీ తరువాయి

ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

# తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్- నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ - ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బ్జడెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్దాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్దాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# గూడ్స్ రైలు ఢీకొని వలస కూలీ దుర్మరణం

**- చంద్రుగొండ రైల్వే స్టేషన్‌లో విషాదం**

అశ్వరావుపేట ఆర్ సి, మార్చ్ 3, తెలంగాణ పత్రిక.

చంద్రుగొండ రైల్వే స్టేషన్ వద్ద మంగళవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. గూడ్స్ రైలు ఢీకొనడంతో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వలస కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మరియు మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు సోయం రాములు (50) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి మిర్చి పంట కోత పనుల కోసం చంద్రుగొండ ప్రాంతానికి వలసగా వచ్చాడు. మంగళవారం ఉదయం పంట కోతకు వెళ్తున్న సమయంలో రైల్వే స్టేషన్ సమీపం లో ఒక వైపు ఆగి ఉన్న గూడ్స్ రైలును దాటి వెళ్లే ప్రయత్నంలో, ఎదురుగా వేగంగా వస్తున్న మరో గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది వెంటనే రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తగూడెం



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. వలస కూలీల భద్రతపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండ

**- కోయి రంగాపురంలో రూ.30 వేల విలువైన సహాయం అందజేత**

అశ్వారావుపేట ఆర్ సి, మార్చి 3, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండలంలోని కోయి రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కారం మల్లయ్య ఇల్లు మార్చి 2న మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. ఈ విషయం తెలుసుకున్న పార్టీ స్థానిక నాయకులు వెంటనే స్పందించి మంగళవారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మండల నాయకుల సహకారంతో సుమారు రూ.30 వేల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు, వంట పాత్రలు అందజేసి ఆర్థికంగా సహాయం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ధైర్యం చెప్పిన నాయకులు, తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కి మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ఫోన్ ద్వారా విషయం తెలియజేయగా, బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తగిన సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల తహశీల్దార్‌కు సమాచారం అందించి ప్రభుత్వ పరంగా లభించే సహాయాన్ని త్వరగా మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ చిన్నంశెట్టి వెంకట నరసింహం రూ.5,000, మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణరావు రూ.5,000 నగదు సహాయం అందజేశారు.గుమ్మడివల్లి ప్రాంత పార్టీ నాయకులు కూడా నిత్యావసర సరుకులు మరియు నగదు సహాయం చేశారు. మాజీ శాసన



సభ్యులు మెచ్చ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. తాను ఇతర కార్యక్రమంతో బయట ప్రాంతంలో ఉన్నప్పటికీ త్వరలో వచ్చి పరామర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి, మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణరావు, మండల నాయకులు సంక ప్రసాద్, కాసాని చంద్రమోహన్, చిన్నంశెట్టి వెంకట నరసింహం, డాక్టర్ భూక్యా ప్రసాద్, జజ్జూరి శ్రీరామమూర్తి, జీవన్ రావు, కోయి రంగాపురం సర్పంచ్ సోడియం చిన్న గంగమ్మతో పాటు పలువురు గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి రాజకీయ వర్గాల్లో హర్షాతిరేకం బీజేవైఎం రాష్ట్ర నేత నందనం విష్ణు దత్త్, జన్మదిన వేడుకలు ఘనంగా





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 03,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం రాజకీయ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపుతూ బిజెపి పార్టీ బీజేవైఎం రాష్ట్ర నేత నందనం విష్ణు దత్త్, జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. హఫీజ్  పెట్ డివిజన్ హుడా కాలనీ లోని ఆయన నివాసం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వేడుకలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేదికను, ఫ్లెక్సీలు, పుష్పాలతో అలంకరించి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో భాగంగా నందనం విష్ణు, కేక్ కట్ చేసి, అభిమానుల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు. పలువురు బిజెపి సీనియర్ నాయకులు, బీజేవైఎం యువ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యువతలో జాతీయ భావజాలం పెంపొందిం చేందుకు, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, శేరిలింగంపల్లి ప్రాంతంలో పార్టీ విస్తరణకు నందనం విష్ణు, కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యువతకు మార్గనిర్దేశం చేస్తున్న ఆయన సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు. చిరకాల మిత్రుడైన నందనం విష్ణుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పత్రిక విలేకరుడు రాజా రవి, ఆయనతో పాటు పత్రికా మిత్రులు సురభి వెంకటేశ్వరరావు, అనిల్ ముదిరాజ్, మల్లాని అశోక్, కర్ర బాబు, పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వేడుకల్లో భాగంగా అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేయగా, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా ఈ జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక వర్గాల సమక్షంలో ఉత్సాహంగా, ఆత్మీయంగా, ఘనంగా నిర్వహించబడటంతో శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రత్యేక చర్చకు దారి తీసాయి..

# రోడ్డు విస్తరణ నేపథ్యంలో అంబేద్కర్ సుందరీకరణ పై అనుమానాలు

ఇల్లంతకుంట, మార్చి 3 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా చేపట్టిన అంబేద్కర్ సుందరీకరణ పనులు రోడ్డు విస్తరణతో ప్రభావితమవుతాయా అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఇటీవల సుందరీకరణ పనుల భాగంగా బౌండరీ తవ్వడం జరిగింది ఇదే సమయంలో  ఆర్ అండ్ బి అధికారులు రహదారి విస్తరణకు సంబంధించి మార్కింగ్‌లు చేశారు. డివైడర్ మధ్య నుంచి ఇరువైపులా సుమారు 50 ఇట్లు మేర రహదారిని విస్తరించేలా గుర్తులు పెట్టినట్లు సమాచారం. పలు దుకాణాల మధ్య గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గ్రామ సభలో ప్రజల సమక్షంలో రహదారి విస్తరణ కార్యక్రమంపై చర్చించి ముందుకు సాగుతామని సర్పంచ్ మామిడి రాజు



తెలిపారు. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న సుందరీకరణ పనులు రోడ్డు విస్తరణ పరిధిలోకి వస్తే అవి తొలగింపుకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రహదారి విస్తరణకు సంబంధించి ఖచ్చితమైన పరిమితులను వెల్లడించి, దానికి అనుగుణం గా సుందరీకరణ పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పనులు కొనసాగితే ప్రభుత్వ నిధులు వృథా కావచ్చని వారు తెలిపారు.

## పుష్పాలంకరణ వేడుకలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 3

అశ్వారావుపేట (నియోజకవర్గం),దమ్మపేట (మండలం),తాటిసుబ్బన్న గూడెం (గ్రామం)లో తాటి శ్రీకాంత్ - దుర్గాదేవి దంపతుల కుమార్తెల పుష్పాలంకరణ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు లి పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో లితాటి ప్రదీప్ చంద్ర ,మాజీ సర్పంచ్ తాటి అశోక్, దమ్మపేట మండల బి ఆర్ ఎస్యువజన విభాగ అధ్యక్షులు మండవ సత్య, ములకలపల్లి మండల బిఆర్ ఎస్ యువజన విభాగ అధ్యక్షులు తాటి ప్రవీణ్,తాటి నాగేంద్ర, గుండె శంకర్,రవి తదితరులు ఉన్నారు.

## హోలీ ఆనందోత్సహాలలో మెదక్ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాలు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 మార్చి

మెదక్ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో హోలీ కార్యక్రమాల్లో రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ , అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి  కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## మెదక్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగ




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 మార్చి

మెదక్ జిల్లా క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ  డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ  అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, సిబ్బంది పరస్పరం రంగులు చల్లుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం సాదా సీదాగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్  రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు

ఇల్లంతకుంట మార్చి 3 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రంగుల పండుగ హోలీ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలో జరిగిన ఈ



వేడుకల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పాత్రికేయులు సమాజానికి అద్దంలాంటి వారని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత తమపై ఉందని తెలిపారు.అనంతరం ప్రెస్ క్లబ్ తరపున మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## గ్రహణం సందర్భంగా దక్షిణ కాశీ మూసివేత



భిక్కనూరు మార్చి 03 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రం మంగళవారం ఉదయం 8.00గలకు ప్రాతకాల పూజ అనంతరం దేవాలయం మూసి వేయబడినది,ఆలయ అనువంశక అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, కొడకండ్ల సిద్ధగిరి శర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ లు తెలియజేశారు,బుధవారం రోజు ఉదయం సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శన సౌకర్యం ఉండునని దేవాలయ కార్యనిర్వహణ అధికారి పి శ్రీధర్ తెలిపారు ఈ క్రమంలో ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

## పంజాగుట్ట 18వ డివిజన్‌లో కాలువల శుభ్రత పనులు



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక)

సోమవారం రెండవ తారీఖున పంజాగుట్ట 18వ డివిజన్‌లో మార్నింగ్ వాక్ సందర్భంగా స్థానిక సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ జామైన కాలువలను గుర్తించి వెంటనే మున్సిపల్ కార్మికులతో శుభ్రపరిచే పనులు చేపట్టించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య పాల్గొని పనులను పర్యవేక్షించారు. సిపిఐ నాయకులు మండల రాజేశ్వరరావు కూడా హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హిమాశ్రీ మాట్లాడుతూ, డివిజన్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ కాలువలు జామవకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా సహకరించాలని కోరారు. స్థానికులు వెంటనే స్పందించి శుభ్రత పనులు చేపట్టినందుకు కార్పొరేటర్‌ను అభినందించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 3

జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఉత్సహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు.హోలీ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో డీఎస్పీలు వెంకట రమణ, రఘు చందర్, రాములు,సిఐ లు కరుణాకర్, రామ్,నర్సింహారెడ్డి, రవి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు,సైదులు, ఎస్.ఐలు నరేష్, సతీష్, అనిల్, సతీష్, గీతా, సుప్రియ, శ్రీధర్ రెడ్డి, ఉమసాగర్, ఉదయ్ కుమార్, సందీప్, కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి ,మార్చి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మంగళ వారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ స్థానిక నాయకులు, యువకులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. దోమకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు పురుషులు రంగులు చల్లుకుంటూహోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నల్లపు శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, రవి, రామచంద్రం రాజు, బాలరాజు, నాని, ముదాం రవి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ హెయిర్ ఆయిల్ తరలిస్తున్న ఆర్ఎంపి డాక్టర్ పట్టివేత

మార్చి 3 తెలంగాణ పత్రిక




ఏన్కూరు మండలానికి చెందిన ఆర్.ఎం.పి కొలిశెట్టి నరేష్ కులిమనాలి టూర్ నుండి వస్తూ బట్టతలపై వెంట్రుకలు మొలిపించే హెయిర్ ఆయిల్ ను తీసుకొని వస్తుండగా కొనిజర్ల పోలీసు వారు అంజనాపురం గ్రామం వద్ద అదుపులోకి తీసుకొని ఒక శాసనసభ్యుడు మద్దతుపై విడిచిపెట్టినారు. గతంలో తాను గాయత్రి హాస్పిటల్ ను ఏన్కూర్ నందు ఎటువంటి పరిమిషన్ లేకుండా నడుపుతూ ఉండగా ఖమ్మం డి.ఎం.హెచ్.ఓ సీజ్ చేసినారు దాంతో తను తన సోషల్ మీడియా లో వైద్యం చేస్తున్నట్టుగా పోస్ట్ పెట్టుచూ ఇంటి వద్దనే ఎటువంటి అర్హతలు లేకుండా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. ఏన్కూర్ నడిబొడ్డుపై ఎటువంటి పర్మిషన్ లేకుండా హాస్పటల్ నడుపుతున్న పట్టించుకోని అధికారులు నన్ను ఏమి చేయలేరంటూ ప్రగాఢ బాల్ పలుకుతున్న దొంగ డాక్టర్ ఆర్.ఎం.పి కొలిశెట్టి నరేష్

**ముడుపుల మత్తులో అధికారులు పట్టించుకోని వైనం**

ఓ ఆర్ ఎం పి ఇంతలా రెచ్చిపోతున్న పట్టించుకోని డిస్టిక్ మెడికల్ ఆఫీసర్ దీనిపై మీడియా పలుమార్లు ప్రశ్నించగా ఫలితం మాత్రం శూన్యం ఏన్కూర్ మండలం డాక్టర్ పి.హెచ్.సి రాములు నీ ప్రశ్నించగా నిబంధనకు విరుద్ధంగా హాస్పటల్ నడిపినందుకు కట్టినటువంటి ఫైన్ రిసిప్ట్ చూయించి అదే హాస్పిటల్ రీఓపెన్కు సంబంధించిన పత్రం అని నమ్మ పలకడం గమనార్హం దీని పై కలెక్టర్ స్పందించి అమాయకమైన గిరిజన ప్రజలను కాపాడాలని నకిలీ వైద్యులను నకిలీ వైద్యులకు అండగా ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

**ఆన్లైన్లో దందా సోషల్ మీడియాలో ప్రచారం.**

ఆన్లైన్ సంస్థలైన ఫ్లిప్కార్ట్, అమెజాన్, గూగుల్ నుంచి ఫేస్ క్రీమ్ అయినటువంటి క్రీమ్స్ ఆయిల్స్ ఆర్డర్ చేసి వాటిపై ఉన్నటువంటి లేబుల్స్ తీసివేసి నైట్ క్రీమ్ డే క్రీమ్ అనే పేర్లతో అమాయక ప్రజలకు విక్రయించి డబ్బులు దండుకుంటున్న డాక్టర్ నరేష్ .దీని పై మీడియా డాగ్ఇన్స్పెక్టర్కు సమాచారం ఇవ్వగా ఫలితం మాత్రం శూన్యం.. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు కొందరు అధికారులు దొంగ డాక్టర్లకు సపోర్టుగా ఉండి వారు ఇచ్చే ముడుపులకు కక్కుర్తి పడి ఎవరైనా దొంగ డాక్టర్ వివరములు వారికి పంపిన అదే సందేశాన్ని మరల దొంగలకు చేర్చుతున్న వైనం ఏన్కూర్ మండలంలో కనిపిస్తుంది. అలాంటి అక్రమార్కులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను మండల ప్రజలు కోరడం జరుగుతుంది.

**ప్రజా ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాజకీయం..**

ప్రజలకు మేలు చేయాల్సిన రాజకీయ నాయకులు కక్కుర్తిగా కొందరు విధించే పైసలకు చేయి చాచి అమాయక ప్రజలకు అన్యాయం చేస్తున్నారు వారు కూడా ఇలాంటి కార్యకలాపాలలో పాల్పంచుకోవడం వల్ల ప్రజల్లో వారికున్న ఇమేజ్ దెబ్బ తినడం జరుగుతుంది దీన్ని కూడా గమనించి సరైన దారిలో నడిచి మండల ప్రజలకు మేలు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## నల్లగండ్లలో కాంగ్రెస్ జెండా ఎగిసింది భారీ చేరికలతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయా

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మార్చి 03 (తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి గణనీయమైన ఊపు వచ్చింది. డివిజన్ రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్న ఈ పరిణామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు యువ నాయకులు, ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి అధికారికంగా చేరారు. సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ మరియు రాజు నాయక్ సమర్థ నాయకత్వంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం నల్లగండ్ల మరియు గోపనపల్లి తండా ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు మరింత బలాన్ని చేకూర్చినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై స్పందించే ధోరణి, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు మమ్మల్ని ఆకర్షించాయి. ప్రజల కోసం పనిచేసే వేదికగా కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం. ప్రజాసేవే మన లక్ష్యం. నల్లగండ్ల డివిజన్ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాబోయే స్థానిక రాజకీయ సమీకరణాలపై ఈ భారీ చేరికలు ప్రభావం చూపే అవకాశముంది. ఈ కార్యక్రమంలో రాకేష్, టిల్లు, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రేమ్, నరేష్, సురేష్, మదన్ నాయక్, రవి నాయక్, సర్దార్, శ్రీనివాస్ నాయక్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. నల్లగండ్లలో మారుతున్న రాజకీయ వాతావరణం కాంగ్రెస్‌కు కొత్త జోష్..

# 19వ డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచిపోనున్న డాక్టర్ స్వప్న

**- 19వ డివిజన్ గర్భిణీలకు ఉచిత డెలివరీ ప్రకటించిన కార్పొరేటర్ డాక్టర్ స్వప్న**

కొత్తగూడెం మార్చి 03 (తెలంగాణ పత్రిక )



కొత్తగూడెంలో ప్రముఖ డాక్టర్లుగా డాక్టర్ స్వప్న డాక్టర్ శంకర్ నాయకులు ప్రజలందరికీ సుపరిచితులే సేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి 19వ డివిజన్ నుండి మొట్టమొదటి కార్పోరేటర్ గా ఘనవిజయం సాధించి డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో దూసుకు వెళ్తున్న కార్పొరేటర్ స్వప్న మరో అడుగు ముందుకు వేసి 19వ డివిజన్ గర్భిణీ స్త్రీలకు ఉచిత డెలివరీ ప్రకటించి తండా డివిజన్ వాసుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేతావత్ స్వప్న. కొత్తగూడెం విద్యానగర్ మెయిన్ రోడ్డు లో న్యూ లైఫ్ హాస్పిటల్ నందు 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతవత్ స్వప్న భూక్య వెన్నెల అనే చిట్టి రామవరం తండ గ్రామస్తురాలకి ఉచితంగా డెలివరీ చేసినారు. ఈ సందర్భంగా 19వ డివిజన్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా డెలివరీ చేయబడుతుందని ఉచితంగా చేసే సేవలను 19వ డివిజన్లో ఉన్న గర్భిణీ స్త్రీలు అందరూ ఉపయోగించుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ స్వప్న శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేసినారు.

# ఘనంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం





వేములపల్లి మార్చి3( తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గల చారిత్రాక దేవాలయం శ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని మంగళవారం వేద పండితులు సూర్యనారాయణ శర్మ, సతీష్ శర్మ, బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 300 మంది దంపతులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు సమీప మండలాల నుంచి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కాదా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచులు, సందీప్, ఎలికట్టి భరత్, ఈవో మృత్యుంజయ శాస్త్రి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురంలో ఆధ్యాత్మిక వైభవం శ్రీ రంగనాయక స్వామి భక్తి పరవశంలో బ్రహ్మోత్సవాలు



తెలంగాణ పత్రిక పెబ్బేరు వనపర్తి జిల్లా మార్చి 03:

శ్రీరంగాపురంలో ఆధ్యాత్మిక క్షేత్రంగాలో మంగళవాద్యాల నాదాలతో మార్మోగుతుండగా, ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడుతోంది. కారణంశ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీమదుత్తర రంగనాథ స్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల ఘన నిర్వహణ. ఫాల్గుణ మాస శుక్లపక్షంలో ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలకు మొదటి నుంచే అపూర్వ స్పందన లభించింది. ఉత్సవాల ఆరంభ సందర్భంగా కొయిలాళ్వార్ తిరుమంజనం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మృత్యంగ్రహణం, అంకురార్పణ, దేవతాహ్వానం, భేరీపూజ వంటి శాస్త్రోక్త కార్యక్రమాలను అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పూజలతో ఆలయం అంతా పవిత్ర వాతావరణంతో నిండిపోయింది. తరువాతి రోజు నిర్వహించిన ధ్వజారోహణం బ్రహ్మోత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గరుడ ధ్వజం ఎగురవేయగానే భక్తులు గోవిందా గోవిందా అంటూ హర్షధ్వానాలు చేశారు. ఆ క్షణం నుంచి శ్రీరంగాపురం గ్రామం ఉత్సవ రంగులో మునిగిపోయింది. ఉత్సవాల భాగంగా నిర్వహించిన వాహన సేవలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సూర్యప్రభ వాహనంపై స్వామివారి దివ్య దర్శనం భక్తులకు అపూర్వానందాన్ని కలిగించింది. శేషవాహన తిరువీధి సేవలో ఆదిశేషుడిపై విరాజిల్లిన రంగనాథ స్వామి రూపం చూసి భక్తులు భక్తి పరవశానికి లోనయ్యారు. హనుమద్వాహన సేవ, మంటపోత్సవం వంటి కార్యక్రమాలు గ్రామమంతా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. మార్చి 2, 2026 సోమవారం చతుర్దశి సందర్భంగా ఆలయంలో విశేష రద్దీ నెలకొంది. సాయంత్రం 6 గంటలకు నిర్వహించిన మోహినీ అలంకరణలో స్వామి అపూర్వ సౌందర్యంతో భక్తులను అలరించారు. అనంతరం రాత్రి 8 గంటలకు జరిగిన గరుడవాహన సేవలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి దివ్య రూపాన్ని దర్శించుకున్నారు. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీమదుత్తర రంగనాథ స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అదే రోజు రాత్రి 10 గంటలకు అత్యంత వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాద్యాల నాదాలు, భక్తుల హర్షధ్వానాల మధ్య స్వామివారి దివ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు స్వామి కటాక్షం పొందామని ఆనందం వ్యక్తం చేశారు. మార్చి 3, మంగళవారం పౌర్ణమి సందర్భంగా గజవాహన సేవ నిర్వహించనున్నారు. ఉదాయం నుండి రాత్రి 8 గంటల వరకు చంద్రగ్రహణం కారణంగా ఆలయం మూసివేయబడుతుందని దేవస్థాన అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, మార్చి 4 నుంచి మార్చి 19, 2026 వరకు కూడా ఆలయంలో ప్రత్యేక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు దేవస్థాన వర్గాలు వెల్లడించాయి. ఈ మహోత్సవాలకు సమీప ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవ మహోత్సవాలను పురస్కరించుకుని ధర్మకర్త మహారాజశ్రీ జె. కృష్ణదేవరావు, దేవస్థాన సముదాయం సభ్యులు, గ్రామ పెద్దలు భక్తులందరినీ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని భక్తిపూర్వకంగా ఆహ్వానించారు. శ్రీరంగాపురంలో కొనసాగుతున్న ఈ బ్రహ్మోత్సవాలు భక్తి,సంప్రదాయం వైభవం కలిసిన ఆధ్యాత్మిక పర్వదినాలుగా నిలుస్తున్నాయి. హరి ఓం శ్రీమదుత్తరరంగనాథ పరబ్రహ్మణే నమః భక్తి ముక్తి ప్రదాత శ్రీరంగనాథ స్వామికి శరణు శరణు శరణు...

# బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ నుండి అమలు చేయాలి

– బహుజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరి గాధ సిద్ధ రాములు

కామారెడ్డి, మార్చి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




బీడీ కార్మికులకు వెయ్యి బీడీ లకు "పెరిగిన కరువు భత్యం,5-రూపాయల50,పై వెయ్యి బీడీలకు అన్ని కలుపుకోని,268-31,పై,లు,ఈ పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ 1,నుండి బీడీ యాజ మాన్యాలు, కార్మికులకు చెల్లించాల్సి ఉంటుంది అని "తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ రోజు నిజామాబాదు జిల్లా కేంద్రం లో శివాజీ నగర్ లో ఉన్న తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు కార్మికుల అందరిని మన యూనియన్ సంఘటిత పరచి పోరాడిన ఫలితంగా కరువు భత్యం అగ్రిమెంట్,1994 సంవత్సరం లో సాధించుకొన్నాం,ఈ అగ్రిమెంట్ ప్రకారం బీడీ కార్మికులకు నిత్య అవసరాలకు ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వం కరువు భత్యం ,పెంచుతుంది, మా కార్మిక సంఘాల తో చేసుకొన్న అగ్రిమెంట్ ప్రకారం 2025 జనవరి నుండి డిసెంబర్,2025,వరకు వినిమయ ధరల పెరుగుదల అనుగుణం గా,1913 పాయింట్ల నుండి 1968 పాయింట్ల పెరిగింది, అంటే,55,పాయింట్లు పెరిగిం ది, పాయింట్ కు 10,పై,సలు చొప్పున కరువు భత్యం రూ,05-50,పైసలు పెరిగింది, ఈ పెరుగుదల ప్రకారం "వెయ్యి బీడీలకు" అన్ని కలుపుకుంటే" వెయ్యి బీడీ లకు"మొత్తం,268-31 పై,సలు,చెల్లించాలి, ఈ అగ్రిమెంట్ ప్రకారం,మే, బీడీ ప్యాకర్లకు,నెలసరి ఉద్యోగుల కు, రోజు 05-50,పై,లు,నెల ఒక్కంటికి "165,రూ,లు" పెరిగింది,ఈ పెరిగిన కరువు భత్యం ,ను తెలంగాణ రాష్ట్రములోని బీడీ యాజమాన్యం బీడీ కార్మికులకు తేదీ-1-4-2026 నుండి చెల్లించాల్సి ఉంటుంది, 2025,సంవత్సరంలో కరువు భత్యం 10-40,పై,పెరిగితే,ఈ 2026,సంవత్సరంలో 5-50,పెగిరింది,అంటే గత సంవత్సరంలో ఎక్కువ పెరిగింది, ఈ సంవత్సరంలో తక్కువ పెరిగింది, అంటే ప్రభుత్వం బీడీ యాజమాన్యం ఒత్తిడి లొంగి పోయింది, తక్కువ పెంచడం జరిగింది, ఎందుకంటే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం లు రోజు రోజు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచడం వాటి ని తట్టుకోవడం కోసం పెంచేదే ఈ కరువు భత్యశీ పెంపుదల కార్మికుల పూర్తిగా అన్యాయం మే,అని మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,భావిస్తుంది, ఈ పెరిగి న కరువు భత్యం బీడీ కార్మికులకు ఏ బీడీ యాజమాన్యం అయిన చేల్లించాని చో మా యూనియన్ కు కార్మికులు తెలియజేసే కార్మికుల పక్షంలో ఉండి పోరాడి ఇప్పిస్తామని తెలిపారు, ఈ సమావేశం లో బిఎల్ టీయూ నిజామాబాదు జిల్లా నాయకులు, రాములు, రేణుకా, ,వనజ,గంగా మణీ,మరియు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రపంచ వనరుల పై ఆధిపత్యం కోసమే అమెరికా యుద్ధాలు

-సిఐటియు నేత పిట్టల అర్జున్

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 3




అమెరికా ప్రపంచంలోని సహజ వనరులు, ముడిచమురు నిల్వలుఎక్కడ వున్నా వాటిపై పెత్తనం కోసమే బరితెగించి సైనిక చర్యలు కు ఆదేశాలపై దిగతోందని దానిలో బాగమే ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడికి పూనుకున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం రామకృష్ణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అనేక యుద్ధాలను నివారించే తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని అలిగిన ట్రంప్ నిజస్వరూపం ఇరాన్ అధినేత ఖమేని నీ అత్యంత కుట్రపూరితంగా హత్య చేయటంలోనూ వెనుజులా దేశ అధ్యక్షుడు మధురోను ఆయన భార్యను అమెరికాలో నిర్బంధించటంలో బహిర్గతం అయిందని అన్నారు. అమెరికా ప్రపంచ దేశాలపై బందిపోటు దొంగల్లాగా ఆయా దేశాల నాయకత్వాన్ని ప్రజలను చంపి ఆర్థిక వ్యవస్థలను ధ్వంసం చేస్తూ దేశాల లొంగదీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగమే ఇరాన్ పై దాడికి తెగబడిందని అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను పౌర సమాజం వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు విజయ లక్ష్మి సత్యవతి యశోద సత్యవేణి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మృతిచెందిన మెడికల్ సిద్ధిరాములు సార్

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 03 (తెలంగాణ పత్రిక):



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. మండల పరిధి కుకునూరు గ్రామానికి చెందిన చిప్ప సిద్ధిరాములు68 సంవత్సరాలు. గత 40 సంవత్సరాల నుండి మండల కేంద్రంలో వైద్య వృత్తిలో కొనసాగుతూ శ్రీనివాస మెడికల్ షాపును నిర్వహిస్తున్నారు. గత నెల 21 తారీఖు నాడు శ్రీనివాస మెడికల్ షాప్ నుండి పక్కనే ఉన్న తన ఇంటికి మధ్యాహ్నం భోజనం చేయడానికి రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో అతివేగంగా బైకు నడుపుతున్న యువకుడు యాక్సిడెంట్ చేయడంతో వెల్లకిల రోడ్డుపై పడి కొమ్ములోనికి వెళ్లిన ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. 11రోజులు చికిత్స పొందుతూ మంగళవారం మరణించినట్లు తెలిపారు. వెల్దుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసి పోస్టుమార్టం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించారు. మంచికి మారుపేరుగా నిలిచిన సిద్ధి రాములు ఇక లేరు అన్న వార్త తెలుసుకున్న వెల్దుర్తి మండలాల్లో కాక ఇతర మండలాల ప్రజలు వచ్చి బోరన విలపించసాగారు. ప్రజలకు ఎల్లవేళల ఆదుకుంటూ ఆప్యాయతగా పలకరింపు మందు గోలీల రూపంలో నయం చేసేవాడు. ఆప్యాయత అనురాగానికి మారుపేరు సిద్ధ రాములు అని బోరుణ విలపించ సాగారు.

# ఘనంగా హోలీ పండుగ సంబరాల కేళి





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలోని ప్రజలందరూ హోలీ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా ఒకరికి ఒకరు పరస్పరం రంగులను చల్లుకుని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ హోలీ పండుగ హిరణ్యకశిపూడిని, విష్ణుమూర్తి నరసింహ అవతారం ఎత్తి, సంహరించిన అనంతరం చెడుపై మంచి విజయకేతనం ఎగురవేసిన శుభ సూచకకు గుర్తుగా, ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగగా కూడా పూర్వీకులు చెప్పుతుంటారు. ఇదే కాకుండా ఈ హోలీ పండుగ సౌభ్రాతృత్వానికి, ప్రజల మధ్యన సోదర భావనను పెంపొందించుకోవడానికి ప్రతీకగా కూడా చెప్పుకోవచ్చు. ప్రజల మధ్యన ఉన్న చెడును తొలగించుకొని మంచికి మార్గం వేసుకునే దానికి కూడా ఈ హోలీ పండుగ ద్రోద పడుతుందని ప్రజలందరు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ.. ఈ హోలీ పండుగ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు.

# 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"కలెక్టర్ల సదస్సు లో మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్






మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 మార్చి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం నూతనంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" మార్చి 6 నుండి జూన్ 12 వరకు అనే ప్రజా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పథకము అమలు పై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్లతో జరుగుతున్న సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం నేపథ్యంలో ఏడుపాయల ఆలయం మూసివేత



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 03:(తెలంగాణ పత్రిక)

మంగళవారం చంద్రగ్రహణం నేపథ్యంలో రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దుర్గామాత ఆలయాన్ని ఉదయం ఆరు గంటలకు మూసివేశారు. వేకువ జామున 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. బుధవారం వేకువ జామునే ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటల నుంచి అమ్మవారి దర్శనం యధావిధిగా కొనసాగుతుందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## చికిత్స పొందుతూ మహిళ మృతి...

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 03:(తెలంగాణ పత్రిక)



పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన జిన్న దుర్గాభవాని (24) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. తరచూ అనారోగ్య విషయమై ఇంట్లో బాధపడుతూ ఉండేది.గత నెల 27న రాతి వేళ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగింది.ఈ క్రమంలో కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా హాస్పిటల్ కు తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది.మృతురాలి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై బి నెగెటివ్ రక్తం అందజేత

**– రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ఏఈఓ అశోక్ రెడ్డి**

కామారెడ్డి, మార్చ్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో పట్టణానికి చెందిన జువ్వాడి భాగ్యమ్మ (48) కి ఆపరేషన్ నిమిత్తమై బి నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అశోక్ రెడ్డి వెంటనే స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నెగిటివ్ గ్రూపులకు సంబంధించిన రక్తం దొరకడం చాలా ఇబ్బందులతో కూడుకొని ఉంటుందని ప్రతి సంవత్సరం మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత అశోక్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. రక్తదాతలు ప్రాణదాత లే అని, సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని ఎన్ని డబ్బులు ఉన్నా రక్తాన్ని పొందడం సాధ్యం కాదని అన్నారు మానవత దృక్పథంతో రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో హోలీ పండుగ జరుపుకున్న గ్రామ పెద్దలు



తెలంగాణ పత్రిక మార్చ్ 3.బోధన్ మండలం.

బెల్లాల్ గ్రామంలో హోలీ పండుగ పురస్కరించుకొని మంగళవారం రోజున. సర్పంచ్ రామావత్ రాజు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఒకరికొకరు. రంగు నీళ్ళను, (గులాల్) పొడి. చల్లుకుంటూ చాలా ఉత్సాహంగా గ్రామ పెద్దలు హోలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. గ్రామంలోని. బంధు మిత్రుల తో రంగులు చల్లుకుంటూ గ్రామ ప్రజల్లో హోలీ పండుగ సాంస్కృతిక ఉత్సవాన్ని నింపింది. ఈ వేడుక సందర్భంగా సర్పంచ్ రామావత్ రాజు మాట్లాడుతూ... హోలీ భారత సాంస్కృతిక ఆధ్యాత్మిక విశేషాలను గుర్తు చేస్తూ విష్ణు భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడానికి విష్ణువు నరసింహ అవతారం ఎత్తి, హిరణ్యకశిపుడిని, సంహరించిన విజయంతో హోలీ ముడిపడి ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక.నే హోలీ పండుగ అని తెలియజేశారు. ఈ వేడుకలో సర్పంచ్ రమావత్ రాజు, ఉప సర్పంచ్ , గ్రామ పెద్ద లైన బుర్రి లక్ష్మణ్, శ్రీనివాస్, నీలకంఠం గౌడ్, లక్ష్మణ్, రాజేందర్, రాజా గౌడ్, స్వామి, రామ రాజు, సంతోష్, భీమ్ సింగ్, మహేష్, కిషోర్లాల్, సురేష్, శ్రీకాంత్, శివ, రూప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ ఆనందోత్సవాలలో ఏఎంసీ చైర్మన్

తెలంగాణ పత్రిక మార్చ్ 3.వర్ని మండలం.



నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో (పాత వర్ని) నిర్వహించిన హోలీ సంబరాలలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ సురేష్ బాబా అత్యంత ఉత్సాహంగా స్థానిక చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుం టూ హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పిల్లలతో కలిసి ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన గౌరవం పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ పండుగ వర్ణభేదం లేని సోదరభావాన్ని చాటుతుందని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, మండల ప్రజలందరికీ ఆయన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంగారెడ్డి మండలం పసల్వాదిలో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సంకీర్తన ఉత్సవం






సంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం సంగారెడ్డి మండలం పసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠంలో సంకీర్తన మహోత్సవ కార్యక్రమం జరిగినది. పీఠాధిపతి బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి భక్తులతో కలిసి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కొనసాగుతుంది కాబట్టి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని చంద్రగ్రహణం సందర్భంగా అందరూ విద్యాపీఠం నందు ఓం నమశ్శివాయ సంకీర్తనలు మునిగిపోవాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు కాకుండా చంద్రగ్రహణం సందర్భంగా అందరూ కలిసి కొనసాగించి తలనంతరం అందరూ పిల్లలకి వెళ్లిపోయి స్నానాలు చేసుకొని ఇల్లును శుద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎం.అనూషకు పీహెచ్.డీ

పటాన్చెరు నియోజకవర్గం మార్చ్ 3 తెలంగాణ పత్రిక



ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషను డాక్టరేట్ వరించింది. 'బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి గొడెల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనూష పరిశోధన, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్ లను లెక్కించడానికి సున్నితమైన ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించినట్టు తెలియజేశారు. ధృవీకరించబడిన పద్ధతులు అద్భుతమైన ఖచ్చితత్వం, ఖచ్చితత్వంతో పాటు స్థిరత్వాన్ని చూపించాయన్నారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండడంతో పాటు, ఫార్మకోకైనెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను ప్రదర్శించాయని వివరించారు. అనూష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వ విద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివ కుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ







వెంకటాపురం, తెలంగాణ పత్రిక , మార్చి 3:

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపురం అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం విస్తృత స్థాయిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎఫ్‌డీఓ ఆదేశాల మేరకు ఫారెస్ట్ కార్యాలయం నుండి వెంకటాపురం బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ర్యాలీలో అధికారులు, సిబ్బంది వన్య ప్రాణుల రక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ ద్వాలియా మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు ఆధారం అని, వన్యప్రాణులు ప్రకృతి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రకృతి ప్రసాదించిన ఔషధ మొక్కలు మానవాళికి అమూల్యమైన వరమని, వాటి సంరక్షణ ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, వన్యప్రాణుల అక్రమ వేట, అడవుల నరికివేత వంటి చర్యలు ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అడవులను సంరక్షించడం ద్వారా వర్షపాతం పెరగడం, భూగర్భ జలాలు మెరుగుపడడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. భవిష్యత్ తరాలకు అడవులు, వన్యప్రాణులు, ఔషధ సంపద అందేలా సంరక్షణ చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ వంశీకృష్ణ, ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ బాలకృష్ణతో పాటు వెంకటాపురం డివిజన్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో హోలీ వేడుకలలో ఒక్కటైన పోలీసులు, ప్రభుత్వ అధికారులు విలేకరులు





మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 3:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు అపూర్వమైన రీతిలో జరిగాయి సాధారణంగా విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ శాఖ, వివిధ శాఖల అధికారులు యంత్రాంగం మీడియా ప్రతినిధులు అందరూ ఒకే చోట చేరి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎస్సై కృష్ణయ్య ఎంపీడీవో వంశీధర్ పాల్గొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యే పోలీసులు, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులు, ప్రజల గొంతుకగా నిలిచే విలేకరులు ఇలా అందరూ తమ హోదాలను పక్కన పెట్టి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు మీడియా మధ్య ఉన్న ఆరోగ్యకరమైన సంబంధాన్ని ఈ వేడుక ప్రతిబింబించింది. నిత్యం వార్తల వేటలో ఉండే స్థానిక విలేకరులు, అధికారులతో కలిసి హోలీ ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రంగుల పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంచాలని, మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఎస్సై, ఎంపీడీవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, పోలీస్ సిబ్బంది పత్రికా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యం చేస్తూ సందడి చేశారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలిసి పండుగ చేసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు క్రాస్ చేస్తుండగా కంటైనర్ ఢీ కొనివంట మాస్టర్ మృతి

కామారెడ్డి ,మార్చి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రోడ్డు క్రాస్ చేస్తుండగా కంటైనర్ లారీ ఢీ కొనడంతో వంట మాస్టర్ దుర్మరణం పాలైన సంఘటన కామారెడ్డి జిల్లాభిక్కనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరు పట్టణానికి చెందిన గడ్డమీది చంద్రం (43) దాబా హోటల్ లో వంట మాస్టర్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఆదివారం రాత్రి తన వ్యక్తిగత పనుల కోసం బస్వాపూర్ గ్రామానికి వెళ్లి.. తిరిగి స్వగ్రామానికి వస్తూ రోడ్డు క్రాస్ చేసే సమయంలో కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఢీ కొట్టింది. దీంతో ఈ ప్రమాదంలో చంద్రం తీవ్రంగా గాయపడి ప్రాణపాయ స్తితిలో కొట్టుమిట్టాడుతుండగా అంబులెన్స్ కి కాల్ చేశారు. అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చంద్రం మరణించాడు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్టు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# గుజ్జ కమలాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- పదవ తరగతి బాల్యమిత్రుల ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ఎంచగూడ గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ మృతితో, ఆ కుటుంబంలో తీరని చీకటిని నింపింది. తాడ్వాయి పస్రా ప్రధాన జాతీయ రహదారిపై జరిగిన ఆ రోడ్డు ప్రమాదం, ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోవడమే కాకుండా, ఒక కుటుంబాన్ని దిక్కులేనిదిగా చేసింది. కష్టకాలంలో ఉన్న కమలాకర్ కుటుంబాన్ని చూసి, ఆయన చిన్ననాటి మిత్రులు చలించి పోయారు. సాదిరెడ్డిపల్లి గ్రామంలో 1996-1997 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి మిత్రులు తమ స్నేహితుడి జ్ఞాపకార్థం, ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ప్రేమతో కూడిన ఆర్థిక సహాయం అందరూ కలిసి తమ వంతుగా, 55,500 రూపాయలను సేకరించి, కమలాకర్ కుటుంబ సభ్యులకు అందించి, "మేమున్నాం అధైర్యపడకండి అంటూ మనోధైర్యాన్ని కల్పించారు. కేవలం మాటలతో కాకుండా, చేతల తో తమ స్నేహ ధర్మాన్ని



చాటుకున్నారు. మరణం దేహానికి కానీ, మనం పంచుకున్న స్నేహానికి కాదని అన్నారు. ఈ మానవీయ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వేణుగోపాల్ రెడ్డి, రజిని, ప్రభాకర్, సత్యనారాయణ, రమేష్, మొయినుద్దీన్, వెంకన్న, భోజ్య, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మ ఆలయంలో ఘనంగా మండె మెలిగే పండగ





**- ఆదివాసీ పూజారుల ప్రత్యేక పూజలు**

మంగపేట,మార్చి,03 (తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ జాతర మొదటిరోజున మండె మెలిగే పండగ ను ఆదివాసీ పూజారులు వడ్డెలు మంగళవారం తెల్లవారుజామున (తెల్లవారితే బుధవారం) ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఘనం గా నిర్వహించారు. అందులో భాగం గా ఉదయం నాగులమ్మ ఆలయానికి ముందు తోరణ స్తంభాలను నిలిపి,పసుపు కుంకుమలతో అలంకరించిన గడప ను ప్రతిష్ఠించారు.అనంతరం వేప మండలు,మామిడి మండలతో కట్టిన దండను పూజారులు వడ్డెలు మరియు ఆదివాసీ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి తోరణాన్ని కట్టారు.అనంతరం గోదావరి జలాలతో శుద్ధి చేసిన నాగులమ్మ కు చెందిన అడారాలను(కుండలు) పసుపు కుంకుమ తో అలంకరించి ధూపం వేసి పూజలు చేసారు.అనంతరం నాగులమ్మ అమ్మవారికి చెందిన డాలు గుడ్డలకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వాటిని డోలు వాయిద్యాల నడుమ ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఆడించారు.సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి గర్భాలయం మధ్యాహ్నం 12:30గంటలకు మూసి తిరిగి రాత్రి 8:30గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తెల్లవారు ఝూమున మండె మెలిగె కార్యక్రమాన్ని ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలతో నిర్వహించారు.ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కొండ చెంచయ్య,మద్దెల అంజయ్య ,జబ్బ రవి,గుండం పురుషోత్తం,చౌలం కృష్ణమూర్తి,కొమరం అశోక్,బొగ్గం సర్వేశం,వాసం సారంగ పాణి, గొప్ప సమ్మారావు,మల్లికార్జున రావు,కొమరం. రామనాధం,కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 03):

దమ్మపేట మండలంలోని నూతనముగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు 290 మందికి పరిపాలన పరంగా వారి భాధ్యతలు, నూతన పంచాయితీ రాజ్ చట్టం- 2018, గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి మొదలగు విషయముల పై అవగాహన కల్పించుటకు శిక్షణ కార్యక్రమములు మల్లారం గ్రామం, రైతు వేదిక నందు ఉదయం 9.30గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమము కు 1. ఆకినేపల్లి, 2.అల్లిపల్లి, 3.అంకంపాలెం, 4.ఆర్లపెంట, 5. బాలరాజుగూడెం 6.దమ్మపేట, 7.గండుగులపల్లి, 8.గణేష్ పాడు, 9.గున్నేపల్లి, 10.జగ్గారం పంచాయతీలకు చెందిన 92 మంది మార్చి 04 వ తేదీ నుండి 08 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. జమేదార్ బంజర్, 2. కొమ్ముగూడెం, 3. లింగాలపల్లి, 4. మల్కారం, 5. మందలపల్లి, 6.మారప్పగూడెం, 7.మొద్దులగూడెం, 8. మొండి వర్రె, 9. ముష్టిబండ, 10.నాచారం గ్రామ పంచాయతీలకు చెందిన 100 వార్డు సభ్యులు మార్చి 09 వ తేదీ నుండి 13 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. నాగుపల్లి, 2. పార్కలగండి, 3. పట్వారిగూడెం, 4. పెద్దగొల్లగూడెం, 5. పూసు కుంట, 6. రాచూరుపల్లి-లచ్చాపురం, 7.సీతారాంపురం, 8.శ్రీరాంపురం, 9. తాటిసుబ్బన్న గూడెం, 10. తొట్టిపంపు, 11. వడ్లగూడెం గ్రామ పంచాయతీలకు చెందిన 98 వార్డు సభ్యులు ఏప్రిల్ 06 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే శిక్షణ తరగతులలో పాల్గొనాలి అని, హాజరయ్యే వార్డు సభ్యులు రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కి అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఉండాలి అని, గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమములో 5 రోజులు తప్పని సరిగా హాజరు అగుటకు పంచాయితీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి అని దమ్మపేట మండల పరిషత్ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.



# పాపన్నపేట మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు

**- అంబరానంటిన హోలీ వేడుకలు**

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 03:(తెలంగాణ పత్రిక)

రంగుల పండుగగా ప్రసిద్ధిగాంచిన హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చెడు మీద మంచి విజయం సాధించిన రోజుగా భావిస్తూ ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఈ పండుగను మంగళవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాత్రి కాముని దహనం చేశారు. పిండి వంటలు నైవేద్యాలు ముగించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు స్నేహితులు ఒకరికొకరు రంగులు పూసుకుని స్నేహభావాన్ని పంచుకున్నారు. ప్రేమ, ఆప్యాయత, అనురాగం, కలగలిపి ఒకరిపై ఒకరు పూసుకుని ఆనంద కేరింతలతో స్నేహ భావాన్ని పంచుకున్నారు. పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదుని రక్షణ పోలిక అని మహిళా దహనం వంటి సంఘటనలు గుర్తుగా హోలీ పండుగను జరుపుకుంటున్నట్లు పురోహితులు తెలిపారు. ఈ పండుగ మనసులోని ద్వేషాలు విభేదాలను దహనం చేసి ప్రేమ ఐక్యతను పెంపొందించాలని సందేశాన్ని స్నేహితుల మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, ప్రతాప్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కుక్కట్ల సత్యనారాయణ, రమేష్, వీరేశం, దోసోని సంగమేశ్వర్, రాజు, యువకులు, చిన్నారులు, పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.



# ఇరిగిపల్లి లో హోలీ సంబరాలు సర్పంచు సుప్రియ పకృతిరంగా వాడకంపై సూచన



సంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ సుప్రియ సతీష్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కామ దాహం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా నిలిచే ఈ పండుగ సందర్భంగా గ్రామాల్లో అందరూ సోదర భావంతో మెలగాలని సర్పంచ్ తెలిపారు. రంగులు పకృతి నుంచి వచ్చే రంగులే వాడాలని ఇలాంటి పండుగలను అందరికీ నిలిచేలా విజయానికి ప్రత్యేకగా నిలిచి పండుగలు సందర్భంగా సోదర భావంతో అందరూ రంగులు చల్లుకోవాలి కానీ, అందరూ కలిసిమెలిసి రంగులు చల్లుకొని అన్నదమ్ముళ్ల అక్కచెల్లెళ్ల ఉండాలని ఊరుపై ఉన్న శ్రద్ధ పండగలపై కూడా ఉండాలని ఆమె తెలిపారు.

# వాసర వంతెన వద్ద భయంగుప్పిట్లో ప్రయాణికులు



సంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా కంగిటి ప్రధాన రహదారి పై ఉన్న వాసర ఊరవాగు వంతెన పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. గత ఏడాది వర్షాలకు వంతెన కోతకు గురవడంతో రహదారి ఇరుకుగామారి, ఎదురెదురుగా వాహనాలు వస్తే ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎక్కడెక్కడో మనమత్తులు చేస్తున్నారు గాని మంచి రోడ్లను అందరు జరిగే ఉరవాగు వంతెన పరిస్థితి మారిందని రాకపోకల వారు చెబుతున్నారు. కావున అధికారులు పట్టించుకోని వంతెనను నిర్మించాలని కోరుచున్నారు.

# సంగారెడ్డి ఐదు నుంచి దుర్గాభవాని ఆలయ వార్షికోత్సవం



సంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి మండలంలోని సినిమాలు కాన్ పేటలో శ్రీ దుర్గా భవాని దేవాలయ 25 వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 5 నుంచి 9 తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో ప్రతిరోజు సామూహిక కుంకుమార్చనలు, అమ్మవారి కళ్యాణోత్సవం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొంటారు కాబట్టి రూల్స్ ప్రకారం చేపట్టే నిబంధనలు అందరూ పాటించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే వార్షికోత్సవ వేడుకలకు ఎలా హాజరవుతారు అలాగే ఈ సంవత్సరం కూడా ఐదు రోజులపాటు జరిగే వేడుకల్లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని దుర్గాభవాని ఆలయ కమిటీ వారు తెలిపారు.

# సంగారెడ్డి మార్చ్ 05జిల్లాస్థాయి క్రీడా పోటీలు

సంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి లోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 5 వా తేదీన జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినట్లు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ పోటీలలో మహిళలు కబడ్డీ, పురుషుల వాలీబాల్, మహిళలు మరియు పురుషుల రన్నింగ్ విభాగాల్లో ఆటలు జరుగుతాయి. 15 నుంచి 29 సంవత్సరాల వయసుగల వారు పాల్గొనవచ్చు అని, మరిన్ని వివరాలకు 9985351111 నెంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు వివిధ గ్రామాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు అన్ని విభాగాల లో ఆరితేరిన వారు కూడా అర్హులని వయస్సు 15 నుంచి 29 సంవత్సరాల వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొనవచ్చని తెలిపారు.

## లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు పలువురికి గాయాలు

కామారెడ్డి , మార్చి 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ శివారులో 44వ నెంబర్ జాతీయ రహదారి పై ఎదురుగా వెళ్తున్న లారీని మంగళవారం ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 13 మందికి స్వల్ప గాయాలు కాగా పెను ప్రమాదం తప్పింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం టీఎస్17 టి6060 నెంబర్ గల కామారెడ్డి డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు నిజామాబాద్ నుంచి కామారెడ్డి వస్తోంది. అయితే బస్సు వెనకాల ఉన్న లారీ రెండుసార్లు బస్సును ఓవర్ టేక్ చేసింది. ఈ క్రమంలో బస్సును తాకుతూ లారీ వెళ్ళింది. వేగంతో వెళ్తున్న బస్సు ముందు వెళ్తున్న అదే లారీని ఓవర్ టేక్ చేస్తుండగా బస్సు ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్ వైపు బస్సు ముందుబాగం పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 13 మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. వెంటనే వారిని 108 వాహనంలో కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం సమయంలో బస్సులో 26 మంది ఉన్నట్టుగా తెలుస్తోంది.

## సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న కామారెడ్డి కలెక్టర్





కామారెడ్డి, మార్చి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.

## చెరువులో మునిగి ఓ యువకుడు మృతి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మార్చ్ 3 (తెలంగాణ పత్రిక)



చెరువులో మునిగి ఓ యువకుడు మృతి చెందినట్లు చిన్న శంకరం పేట. ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో మంగళవారం హోలీ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఇదే గ్రామానికి చెందిన కర్రే మహేందర్ (20) వేడుకల్లోపాల్గొని తన స్నేహితుల తో కలిసి హోలీ ఆడుకోవడానికి బయటకు వెళ్లినాడని, కానీ మధ్యాహ్నము సుమారు 1గంటలప్పుడు హోలీ ఆడుకొని వచ్చి చందంపేట పెద్ద చెర్వులో స్నానము చేయుటకు వెళ్లి, ప్రమాదవాశాత్తు అట్టి పెద్దచెర్వు నీటిలో మునిగి చనిపోయినాడని మృతుని తండ్రి కర్రే చిన్న నర్సింలు ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## నిజాంసాగర్ మండల కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా



జుక్కల్ ఆర్సి / తెలంగాణ పత్రిక, మార్చి 3

నిజాంసాగర్ మండల కేంద్రంలో హోలీ పండుగను యువకులు, చిన్నారులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, అభినందనలు తెలుపుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు గుంపులుగా చేరి హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు. చిన్నారులు రంగులతో ఆడుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండుగ వాతావరణంతో మండల కేంద్రం రంగుల మయంగా మారింది.

# ఎక్లాశ్‌ఖాన్ పేట తండా గ్రామ పంచాయతీ

నడిగూడెం మార్చి03 (తెలంగాణ పత్రిక)

ఎక్లాశ్‌ఖాన్ పేట తండా గ్రామ పంచాయతీకి చెందిన శ్రీ బనోతు వెంకన్న కుమారుడు శ్రీ బనోతు ఉపేందర్ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. నిర్వహించిన గ్రూప్3 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఆడిటర్ / పే & అకౌంట్స్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగ నియామకానంతరం గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ సర్పంచ్ శ్రీమతి ధరావత్ వరలక్ష్మి డా.వెంకట రమణ. ఆధ్వర్యం లో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి ఉన్నత స్థానాన్ని సాధించిన ఉపేందర్ గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమిస్తే విజయాలు సాధ్యమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, యువకులు,



మహిళలు పాల్గొని ఉపేందర్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భవన నిర్మాణ రంగ కార్మికులకు అవగాహన సదస్సు

కామారెడ్డి ,మార్చ్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లాకామారెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణ రంగాల కార్మికులకు లింగంపేట్ మండలం లో సంగం భవనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ కోశాధికారి ధ్యాన బోయిన శ్యామ్ జిల్లా కార్యదర్శి తన్నీరు చిరంజీవి ప్రచార కార్యదర్శి అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామారెడ్డి జిల్లా కార్మికసహాయక అధికారి సయ్యద్ ఖమరుద్దీన్ పాల్గొని నిర్మాణ రంగంలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు సంక్షేమ మండలి నుండి జారీ చేస్తున్న లేబర్ కార్డు తప్పనిసరిగా చేసుకోవాలని అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి శ్రమ యోగి మంధన్ యోజన లో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని మరియు ఈ-శ్రమ్ కార్డ్ చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం సంక్షేమ మండలి ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే కార్మిక శాఖ అధికారుల దృష్టికి లేదా సంక్షేమ మండలికి తెలుపాలని అదే విధంగా కార్మిక సంఘాల కార్మికుల కొరకు చేస్తున్న కృషిని కొని ఆడడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ మాట్లాడుతూ ప్రతీ కార్మికుడు సంఘంలో సభ్యులుగా ఉండి సంఘాలను బలోపేతం చేయాలని



సంఘాలు బయోలోపేతం ఉంటే సంక్షేమ పథకాలు అందుతాయి అని కార్మికులు ఏకం కాకపోతే ఉన్న పథకాలు తీసేయడం జరుగుతాదని మన పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో గత కొన్ని సంవత్సరాల నుండి అక్కడి కార్మికులకు సంక్షేమ పథకాలు ఏవి అందడం లేదని అక్కడ సంక్షేమ మండలి లేపాయడం జరిగింది అని తెలుపడం జరిగింది. ఆ విధంగా ఇక్కడ జరగకూడదు అంటే ప్రతి కార్మికుడు సంఘాలకు కట్టుబడి ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల వివిధ గ్రామాల కార్మికులు కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షణ





- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలోని తులసి డాక్టర్ బూచి రెడ్డి వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నా మని, పెండింగ్‌లో ఉన్న శాంక్షన్ కానీ మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ సిసి రోడ్డు నిర్మాణ సమయం లో కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ కాపీలో ఉన్న అన్ని అంశాలను పరిగణంలోకి తీసుకోవాలని రోడ్డు నిర్మాణ సమయంలో ఖచ్చితంగా 4.5 మీటర్ల వెడల్పుని రోడ్డు నిర్మాణం చేయాలని, అవకాశం లేని సందర్భాన రోడ్డు పొడవును పెంచాలని అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కాలనీ వాసులకు రోడ్డు నిర్మాణ సమయాన ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా, త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని వారు అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ సీనియర్ నాయకులు కోకొండ జగన్, తిరుపతి యాదవ్,ఏదుల్ల కొండల్ రెడ్డి, వంజరి నర్సింగ్ రావు, పండ్ల కిషన్, బంటి గౌడ్ ముద్ధం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్,బాలు రవి,సురేష్, బస్తి వాసులు యాదమ్మ, కృప,శ్రీకాంత్ రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఎంబీబీఎస్ చెక్కుల పంపిణీ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు నివాసం లో 7 గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎంబీబీఎస్ చెక్కులు అందజేయడం జరిగింది. హరీష్ రావు తన్నీరు అభినందనలు తెలియజేస్తూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య విద్యార్థులకు చెక్కులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే మొత్తం 122 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇది కేవలం దానంగా కాకుండా భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థలో పెట్టుబడిగా భావించాల్సిన అంశమని ఆయన తెలిపారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చే ప్రతిభావంతమైన యువతను ప్రోత్సహిస్తూ విద్య ద్వారా సాధికారత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల స్థాపనతో "వైట్ కోట్ విప్లవం" సాకారమైందని, దీని ద్వారా వైద్య విద్య అవకాశాలు విస్తరించి, ప్రభుత్వ వైద్య సేవలు మరింత బలోపేతం అయ్యాయని హరీష్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి ,ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ మహేష్ గౌడ్, వంజరీ ప్రవీణ్ కరిపే పిల్లి నాగరాజు బోసాని పవన్ కుమార్ ,దయాకర్ రెడ్డి, శ్రవణ్, రఘువరన్, నాని, రాజేష్ గౌడ్, కడిగే శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి రాజస్థానీ ఇలా ఆధ్వర్యంలో హోలీ వేడుకలు





**– ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 తెలంగాణ పత్రిక

హోలీ పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ రాజస్థాని మార్వాడి సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కాముని దహన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎస్ ఐ విజయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ అంతర్గత కామం, అహంకారం, చెడు ఆలోచనలను దహనం చేసి, ప్రతి ఒక్కరి జీవితంలో మంచిని పెంపొందించే సంకేతంగా, పాత కట్టెలు, పిడుకలతో పెద్ద మంట పెట్టి ఈ కాముడి దహనం కార్యక్రమం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సంఘం అధ్యక్షుడు కైలాష్ శర్మ, మార్వాడీ నాయకులు నరేష్ సాంక్ల, పవన్ కుమార్ శర్మ, బాబులాల్ జీ, స సిర్వీ, దుర్గా రామ్, వినోద్ జైన్, బైరొ సింగ్, నారాయణ లాల్, హంబాడ్, నేమిచంద్ కచ్చావ, సోహన్ లాల్ సిర్వీ, దినేష్ టాంక్, నరేష్ ఖండెల్వాల్, చోగారం సిర్వీ, అనిల్ జైన్, ప్రకాష్ చౌదరి, ఓం ప్రకాష్ చౌదరి, పురుషోత్తం తివారి, సునీల్ జీ అశోక్, అనిల్ గుప్తా, దేవేందర్ కుమార్, శేఖర్ గౌడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కో-ఆపరేట్ ఫైనాన్స్, కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి





**– భవిష్యత్తులో మరింత రాజకీయ ఉన్నతిని సాధించాలని ఆకాంక్ష**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర బీసీ కో–ఆపరేట్ ఫైనాన్స్, కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ జన్మదిన సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాల తో సుఖ సంతోషాలతో ఉంటూ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతిని సాధించి ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, రంగన్న గౌడ్, విక్రమ్, సంగ్రం, పాటిల్, బిట్టు, తదితరులు పాల్గొని శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమలయపాలెం మండలవ్యాప్తంగా ఘనంగా హోలీ ఉత్సవాలు

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

తిరుమలాయపాలెం మండలంలో వివిధ గ్రామాల్లో హోలీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు మండల పరిధిలోని పిండప్రోలు, దమ్మయి గూడెం, బీరోలు, కొక్కిరేణి బచ్చోడు , బచ్చోడు తండా సుబ్లేడు, కాకరవాయి పైనంపల్లి రాజారం సుబ్లేడు హస్నాబాద్ రాజారం హైదర్ సాయి పేట జల్లేపల్లి పాతర్లపాడు తిరుమ లాయపాలెం ఆయా గ్రామాలలో యూవత ఒకరి కి ఒకరు రంగులు పూసుకొని సంప్రదాయభాద్ధంగా హోలీ పండుగనుజరుపుకున్నారు రంగుల పండగ ప్రసిద్ధి చెందిన హోలీ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తి భావోద్వేత్త మహోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. శీతాకాలంకి వీడ్కోలు పలుకుతూ వసంత రుతుకు స్వాగతం పలికే పండుగ సామాజిత్వానికి స్నేహానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. హోలీ పండుగకు ముందు రోజు నిర్వహించే పోలిక దాహం ప్రత్యేక ఆకర్షంగా నిలిచింది చెడుపై మంచి సాధించిన విజయానికి సూచిక ఈ కార్యక్రమం నిర్వహిస్తారు భక్త ప్రహ్లాదుని రక్షించిన శ్రీ మహా విష్ణువు కృపని స్మరించుకుంటూ ప్రజల అగ్గి చుట్టూ ప్రదక్షిణ చేసే ప్రార్థనలు చేస్తారు రెండు ఆలోచనలు దురాచారాలు దహించబడాలని ఆకాంక్షిస్తారు తర్వాతి రోజు రంగులతో ఆడుకునే హోలీ సంబరాలు గ్రామాలు పట్టణాలు అన్న తేడా లేకుండా ఉత్సాహంగా సాగుతాయి చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ చల్లి ఒకరినొకరు అలింగనాలు చేసుకుంటూ శుభాకాంక్షలు. దప్పుల భోగిపురం ముత్యాలు పాటలతో ప్రాంతాల సందడిగా హోలీ సందర్భంగా ప్రత్యేక వంటకాలు కూడా తయారు చేస్తారు ఉత్తర భారత దేశంలో గుజరాబట్టి మిఠాయిలు మన ప్రాంతాల్లో బూరెలు పూర్ణాలు వంటివి తయారుచేసి పంచుకుంటారు ఈ పండుగ కులమత బేధాలు లేకుండా అందరిని ఒకే వేదికపై తీసుకువస్తుంది. ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సహజ రంగులను ఉపయోగి ంచాలని అధికారులు సూచిస్తున్నారు. నీటి వృధాను నివారించడంతోపాటు



రసాయనరంగులు వల్ల కలిగే హానిక దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసు కోవాలని. మొత్తంగా హోలీ పండుగ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచి స్నేహభావం సౌభ్రతత్వాన్ని బలోపేతం చేసే రంగుల వేడుకగా కొనసాగుతుంది. ఇది తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఈరోజు నిర్వహించుకున్న హోలీ పండుగ సంబరాల యొక్క విశిష్టత

# ముగిసిన డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరు

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

గత నెల ఫిబ్రవరి 21 వ తారీఖు నుండి వికారాబాద్ జిల్లా హరిత గార్డెన్లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ మరి తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరాలు మార్చి 2 వ తేదీతో ముగిసింది ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, భావి భారత ప్రధాని లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి వివరించడం జరిగింది అని తెలిపారు.దేశంలో ఉన్నట్టు వంటి స్థితిగతులు భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోతున్న సమస్యల పైన, అదేవిధంగా నేడు దేశంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అని తెలిపారు.అదే విధంగా మతతత్వ పార్టీల నుండి ఈ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా మైనారిటీలు, స్త్రీలు ఈ దేశం లో ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు సవాళ్లు, కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండి ఎలా బలోపేతం చేయాలి, పార్టీ నిర్మాణం గ్రామాలనుంచి రాష్ట్రం వరకూ నిర్మాణం ఎలా ఉండాలి, అలాగే అమెరికా చైనాల ఆధిపత్యంలో బలవుతున్న చిన్న చిన్న దేశాలు అలాగే అమెరికాకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ భవిష్యత్తులో భారతదేశం అనేక సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యల గురించి మతతత్వ పార్టీల నుంచి పొంచి ఉన్న ప్రమాదం గురించి దేశంలోని వనరులన్నీ అంబానీ ఆధానీ ల పరం ఎలా చేస్తున్నారు, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో అలాగే దేశంలో గిగ్ వర్కర్లు ఎదుర్కొంటు న్నటువంటి అనేక సమస్యలు, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సినటువంటి చట్టపైనటువంటి చర్యలు మీద సుదీర్ఘంగా దాదాపు మూడు గంటల



పాటు రాహుల్ గాంధీ వివరించడం జరిగింది అని తెలిపారు.ముఖ్యంగా స్వాతంత్రం రాకమందు స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాత్ర కాంగ్రెస్ పార్టీ అవశ్యకత ఎలా ఉంది అనేటువంటి అనేకంశాలపై రాహుల్ గాంధీ క్లుప్తంగా వివరించడం జరిగింది. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కెటిఆర్ కు లేదని అనవసర ఆరోపణలు చిల్లరగా మాట్లాడటం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు.

## సర్పంచ్ గజ్జల జీవన్ సమక్షంలో ఘనంగా హోలీ



జుక్కల్ ఆర్సి / తెలంగాణ పత్రిక మార్చ్ 3

మహమ్మద్ నగర్ మండలం బూర్గుల్ గ్రామంలో హోలీ సంబరాలు ఘనంగా మహమ్మద్ నగర్ మండలం బురుగులు గ్రామంలో హోలీ పండుగను యువకులు, చిన్నారులు ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధులన్నీ రంగుల మయంగా మారి పండుగ శోభను సంతరించుకున్నాయి. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, హోలీ శు భాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జల జీవన్ పాల్గొని యువతతో కలిసి హోలీ వేడుకల్లో భాగమయ్యారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందిం చడానికి ఇలాంటి పండుగలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. చిన్నారులతో కలిసి రంగులు ఆడుతూ వారికి ఆశీస్సులు అందించారు.

## రోజుకు ఒక మొక్క నాటే కార్యక్రమం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ప్రకృతిని కాపాడాలనే మహత్తర లక్ష్యంతో విశ్వ మిత్ర చౌహాన్ చేపట్టిన "రోజుకు ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా, నేడు గుడూరులోని నివాసంలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ఒక మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే సూత్రాన్ని ఆచరణలో పెట్టి ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటి, దాన్ని సంరక్షించాలని, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ కు రూ.13.30 కోట్ల నిధులు మంజూరు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 3 తెలంగాణ పత్రిక

ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వివిధ రకాల అభివృద్ధి పనుల కు నిధులు మంజూరు పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కృషి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి భగాయత్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతూ వస్తున్నారు. 1) రూ.3 కోట్ల 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు , 2) రూ.9 కోట్ల 80 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు.

## మెండెస్ బుక్ ఆధ్వర్యంలో నూతన షార్ట్ మూవీ ప్రారంభం

**– బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 తెలంగాణ పత్రిక

మండేస్బుక్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతన షార్ట్ మూవీ ని ఉప్పల్ హెచ్ఎండిఎ లేఔట్ బాగాయత్ లో గల గొప్పల చెరువు కట్ట మైసమ్మ ఆలయం లో స్క్రిప్ట్ పూజ చేయించి మూవీ నుంచి స్టార్ట్ చేయడం జరిగింది

ఈ సినిమాకి షామీర్పేట్ వినోద్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఉప్పల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాషపల్లి నిరంజన చారి మొదటి షార్ట్ కి దర్శకత్వం వహించారు ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ ఆనంద నరసింహారెడ్డి చేతుల మీదుగా డైరెక్టర్ నాగిరెడ్డికి స్క్రిప్ట్ అందజేసి హీరో అఖిల్ హీరోయిన్ దీప్తి రెడ్డికి కెమెరామెన్ రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోటగిరిలో వార్డు సభ్యులకు శిక్షణ.



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 3.

కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల ఉప సర్పంచులకు వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీఓ ముజాఫర్ బేగ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల సందర్భంగా శిక్షణ నిర్వాహకులు వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 గ్రామ పరిపాలన వ్యవహారాలు బాధ్యతలు అభివృద్ధి అంశాలపై గ్రామంలోని వార్డ్ లోని సమస్యలను ఏ విధంగా పరిష్కరించుటకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విష్ణు ఎంపీ ఎంపీ ఓ ముజాఫర్ బేగ్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నిర్వాహకులు శ్రావణ్ వివిధ గ్రామాల ఉప సర్పంచులు కర్రేవార్ శ్రీకాంత్ గూగుల్లోత్ లక్ష్మన్ నోగూరి బాలరాజు కొలి రేఖ వార్డు సభ్యులు వడిత్య రామ్ కిషన్ బానోత్ యశ్వంత్ కేతావత్ పవన్ హాలవత్ సీతాబాయి కుమ్మరి గగన్ సతీష్ గైని శోభ చంద్రు మహిత రాథోడ్ లక్ష్మణ్ లక్ష్మి గణేష్ రావ్ జాకీర్ వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యదొర వేషధారణలో డ్రగ్స్ పై వినూత్న అవగాహన



వేములపల్లి, మార్చి 03, తెలంగాణ పత్రిక:-

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని అమనగల్లు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా కొయ్యదొర వేషధారణలో డ్రగ్స్ పై వినూత్నంగా అవగాహన కల్పించారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను భక్తులకు పంచుతూ ఫ్లెక్సీ, మైక్ సెట్ ద్వారా గంజాయి, డ్రగ్స్ ,మత్తు పదార్థాల, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలన్నారు. జానపద కళలను కాపాడడం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

# ముధోల్ లోఘనంగా హోలీ పండుగ సంబరాలు



ముధోల్:03 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ పండుగాను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా కాముని దహనం చేసిన మరుసటి రోజు ప్రజలు హోలీ పండుగను జరుపుకున్నారు. దీంతో సహజ సిద్ధమైన రంగులతో యువకులు, యువతులు, చిన్నారులు కలిసి ఆనందంగా హోలీ పండుగ జరుపుకున్నారు. అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# చల్ గల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు

- దర్శించుకున్న చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల ప్రతినిధి మార్చి 3 (తెలంగాణ పత్రిక):



చల్ గల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి కృపతో ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని చైర్మెన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్, సురేష్, సత్తన్న, దయాకర్, వెంకటేష్ తదితరులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లింగాలలో దేవరపల్లి గోపయ్యకు ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ నివాళులు





మార్చ్ 3 తెలంగాణ పత్రిక

మట్టా రాగమయి దయానంద్ గారు కల్లూరు మండలం లింగాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి మంగపతి తండ్రి "శే" దేవరపల్లి గోపయ్య పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే లింగాల, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై గోపయ్య కి నివాళులు అర్పించారు.

# నయాబజార్ సెంటర్‌లో నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ



మార్చ్ 3 తెలంగాణ పత్రిక

నాన్న ఫౌండేషన్ ఫౌండర్స్ గోల్ల మాధవినిరంజన్ దంపతుల ఆధ్వర్యంలో నయాబజార్ సెంటర్‌లో పేదలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి త్రీటౌన్ సీఐ జే. మోహన్ బాబు, ఎస్ఐ డి. కొండలరావు, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాన్న ఫౌండేషన్ స్థాపించి సంవత్సరకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. స్వలాభాపేక్ష లేకుండా సమాజ సేవే లక్ష్యంగా చేపడుతున్న ఈ అన్న ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఎంతోమందికి మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతమందిని సామాజిక సేవలో పాల్గొనడానికి ప్రేరేపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గెల్లా కృష్ణవేణి మరియు వాసవి ట్రస్ట్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూదాన్ నిర్వాసితులను ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం





- తుమ్మల, శ్రీనివాస్ రెడ్డి, భట్టి పేదల పక్షమే అంటే మా పోరాటంలో భాగస్వామ్యం కావాలి.
- బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విషాదారన్ మహరాజ్

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఖమ్మం : వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించినారు . వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహరాజ తెలియజేశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్, కటకం వెంకటలక్ష్మి, వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవం





- జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక
- యూనియన్లకు అతీతంగా వేడుక

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ జర్నలిస్టు యూనియన్లకు చెందిన సీనియర్, జూనియర్ విలేకరులు, జర్నలిస్టు నేతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా 5 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి జర్నలిస్ట్ లకు పంచిపెట్టారు. స్నేహసౌహార్ద వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ కుటుంబస్ఫూర్తిని ప్రతిబింబించింది. 24 ఏళ్ల ప్రస్థానంలో ప్రెస్ క్లబ్ సాధించిన విజయాలను స్మరించుకుంటూ, సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు. సభలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం, టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లెల శిల్ప తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదన్నారు. బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మార్గాలు చూపడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హక్కుల సాధనకోసం యూనియన్లకతీతంగా ఇదే తరహాలో ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్‌తో పాటు గెంటెల కుమార్, ఎలుగోటి వెంకట్, కప్పల మధు, నల్ల రాకేష్, జిల్లెల్ల మల్లేష్, షేక్ సోనియా, చిన్నంశెట్టి రాంబాబు, బుర్ర శ్రీనివాస్ కళ్యాణం, ప్రగాని గోపీచంద్, షేక్ నాగుల్ మీరా, వేల్పుల జ్యోతి, శీలం కరుణాకర్ రెడ్డి, గౌరవరపు జగదీష్ శ్రీనివాస్, మొగిలి నాగేశ్వరరావు, దునక శ్రీనివాసరావు, మద్దెల చిన్ని, టి. బిక్షం, నీరుడు రాంబాబు, పాగ యోనా, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభ్యులకు భోజన విందు ఏర్పాటు చేశారు.

## రాజ్యసభకు 9 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీజేపీ.. బిహార్ నుంచి నుంచి నితిన్ నబీన్

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారంనాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు.

### అభ్యర్థులు వీరే

-బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్
-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్
-ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ
-హర్యానా నుంచి సంజయ్ భాటియా
-ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్
-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హా



### రాజ్యసభ అభ్యర్థుల గురించి..

సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులియాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకుముందు బిహార్‌లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభాగం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మీ వర్మ ఛత్తీస్‌గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

## ఇంధన ధరలు పెరుగుతాయా? ప్రభుత్వం ఏం చెబుతోందంటే..

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తం గా యుద్ధం కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే ఆదేశ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని అంతమొందించిన భద్రతా బలగాలు.. ఇంకా దాడుల పరంపరను కంటిన్యూ చేస్తున్నాయి. మరోవైపు ఇరాన్ సైతం తగ్గడం లేదు. ప్రతీకార దాడులతో చెలరేగిపోతోంది. ఇజ్రాయెల్, అమెరికాపై దాడి చేస్తూనే.. ఇరాన్ చుట్టూ ఉన్న వాటి మిత్రదేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైనా విరుచుకుపడుతోంది. దీంతో మధ్య ప్రాచ్యంలో యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలను రేపుతోంది. ఈ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ సహా మధ్యప్రాచ్య దేశాల నుంచి భారత్ అనేక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోంది. దీంతో ఈ యుద్ధ ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇరాన్, గల్ఫ్ కంట్రీస్ నుంచి చమురు, గ్యాస్, విలువైన ఖనిజాలు, ఎలక్ట్రానిక్ గూడ్స్‌ని భారత్ దిగుమతి చేసుకుంటుంది. అయితే, యుద్ధం నేపథ్యంలో ఇరాన్.. రవాణా కేంద్రమైన హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. హార్ముజ్ జలసంధిని మూసి వేయడంతో భారత్‌కు వచ్చే ఆయా ఉత్పత్తుల రవాణా నిలిచిపోయింది. దీంతో మన దేశంలో వీటి ధరలు విపరీతంగా పెరిగిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారం, వెండి, ఎరువులు, వ్యవసాయ పరికరాల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



### టెన్షన్ అవసరం లేదు..

మార్కెట్ వర్గాల అంచనాలు అలా ఉంటే.. ప్రభుత్వ వర్గాలు మాత్రం టెన్షన్ పడాల్సిన అవసరం లేదని చెబుతున్నాయి. ముడి చమురు, గ్యాస్ విషయంలో కంగారుపడాల్సిందేమీ లేదంటున్నారు. ఈ విషయంలో భారత్ కంఫర్ట్ జోన్‌లోనే ఉందంటున్నారు. 'ముడి చమురు, ఎల్‌పిజి, ఎల్ఎన్‌జిల విషయానికొస్తే టెన్షన్ పడాల్సిన పనిలేదు. ప్రస్తుతం 25 రోజులకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నాయి. మరో 25 రోజులకు సరిపడా ఉత్పత్తులు రవాణాలో ఉన్నాయి.' అని ప్రభుత్వ వర్గాలు జాతీయ మీడియాకు తెలిపాయి.

# ఇప్పటికే ఆలస్యమైంది: ట్రంప్

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

అమెరికాతో చర్చలకు సిద్ధమంటూ ఇరాన్ దిగి వచ్చింది. అలాంటి వేళ ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దేశానికి చెందిన మిలటరీ నాయకత్వంతోపాటు రక్షణ రంగానికి చెందిన సామర్థ్యాలను నాశనం చేశామన్నారు. ఇదంతా జరిగిన తర్వాత తమతో చర్చలకు సిద్ధమని ఇరాన్ అంటుందని పేర్కొన్నారు. కానీ ఇప్పటికే ఆలస్యమైందనంటూ ట్రంప్ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు . అమెరికా వద్ద ఆధునిక ఆయుధాలు ఉన్నాయని.. అవి కూడా అపరిమితంగా ఉన్నాయని వివరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ట్రంప్ వెల్లడించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రీగన్ లాగా.. అధ్యక్షుడు కూడా నేలపై బూట్లు వేయకుండానే ప్రపంచాన్ని మార్చడానికి ఒక మార్గాన్ని కనుగొన్నారంటూ వైట్ హౌస్ మాజీ స్పీచ్ రైటింగ్ డైరెక్టర్ మార్క్ థిస్సెన్ రాసిన కాలమ్‌కు ప్రతిస్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.



## ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు.



## మార్చి నెలాఖరు వరకు పాకిస్తాన్ గగనతలం పాక్షిక మూసివేత

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

మధ్యప్రాచ్యంలో ఘర్షణల తీవ్రత దృష్ట్యా వాణిజ్య విమానాలకు అనుమతి లేకుండా తమ గగనతలాన్ని పాక్షికంగా మూసివేస్తున్నట్టు పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (PAA) ప్రకటించింది. మార్చి 3వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఆంక్షలు మార్చి 31వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిపింది.అమెరికా-ఇజ్రాయెల్ గత శనివారంనాడు ఇరాక్‌పై దాడులు మొదలుపెట్టడం, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై టెహ్రాన్ ప్రతిదాడులు దిగడంతో వివిధ దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నాయి. ప్రధాన ఎయిర్‌లైన్స్‌లు కీలక మార్గాల్లో ప్రయాణాలను రద్దు చేయడం లేదా దారి మళ్లించడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. పాకిస్థాన్ నుంచి దుబాయ్, దోహా, అబూదబి, మస్కట్ ఇతర ప్రాంతాలకు సుమారు 184 అంతర్జాతీయ విమానాలు సోమవారంనాడు రద్దయ్యాయి. దీంతో కరాచీ-లాహోర్ విమాన మార్గాల్లో కమర్షియల్ విమానాలను పాక్షికంగా మూసివేస్తున్నట్టు పీఏఏ ప్రకటించింది. అయితే కచ్చితమైన కారణాన్ని వెల్లడించలేదు. ఒక్క సోమవారంనాడే పాకిస్థాన్‌కు 100కు పైగా విమానాలు రద్దయినట్టు ఒక అధికారి తెలిపారు. ఇరాన్‌పై యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇంతవరకూ పాకిస్థాన్ నుంచి మధ్యప్రాచ్చ దేశాలకు వెళ్లాల్సిన 300కు పైగా విమానాలు రద్దయినట్టు చెప్పారు. అయితే దేశీయ విమానాలకు పెద్దగా అంతరాయం కలగలేదన్నారు. విమానాల రాకపోకల అప్‌డేట్స్‌పై ప్రయాణికులు సంబంధిత ఎయిర్‌లైన్స్‌తో ఎప్పటికప్పుడు సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని పాకిస్థాన్ పౌర విమానయాన శాఖ ప్రతినిధి ఒకరు సూచించారు.




## చైనా చమురు రంగంపై యుద్ధ ప్రభావం




మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య ఘర్షణల ప్రభావం చైనా చమురు రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. జెజియాంగ్ పెట్రోకెమికల్‌లో ఉత్పత్తయ్యే 2 లక్షల బ్యారెళ్ల యూనిట్‌ను చైనా మూసివేసింది. మార్చి నెలలో జెజియాంగ్ పెట్రోకెమికల్స్ తన ఉత్పత్తిలో 20 శాతాన్ని తగ్గించింది. రోజుకు 8 లక్షల బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేసే అతిపెద్ద రిఫైనరీగా ఈ పెట్రో కెమికల్స్ ఉంది.మరోవైపు ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా భారత పరిశ్రమలపై నీలి నీడలు కమ్ముకున్నాయి. పలు పరిశ్రమలకు ఎల్ఎన్‌జీ సరఫరాను వివిధ భారత్ కంపెనీలు తగ్గించాయి. పరిశ్రమలకు 10% నుంచి 30% వరకు ఎల్ఎన్‌జీ సరఫరాను కంపెనీలు తగ్గించాయి. ఈ మేరకు పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ నుంచి గెయిల్, ఐఓసీకి సమాచారం అందింది.

## కేంద్ర మాజీ మంత్రి ఉన్నికృష్ణన్ కన్నుమూత

మార్చ్ 3 తెలంగాణ పత్రిక

కేంద్ర మాజీ మంత్రి కేపీ.ఉన్నికృష్ణన్ కన్ను మూశారు. కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న 90ఏళ్ల ఆయన.. కేరళ కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉన్నికృష్ణన్ మరణం పట్ల కేరళ ముఖ్య మంత్రి పినరయి విజయన్ సంతాపం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన ఉన్నికృష్ణన్.. 1971 నుంచి 1996 వరకు వడకర పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. 1989-90 మధ్య కాలంలో దివంగత మాజీ ప్రధాని వీపీ.సింగ్ హయాంలో ఉన్నికృష్ణన్ కేంద్ర మంత్రిగానూ సేవలందించారు. 1990లో గల్ఫ్ యుద్ధ సమయంలో నాటి ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను రహస్యంగా కలిశారు. నాడు ప్రాణాలకు తెగించి మరీ సుమారు ఒకటిన్నర లక్షల మంది భారతీయులను స్వదేశానికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. మంత్రివర్గ సభ్యులంతా దీనికి వ్యతిరేకంగా సలహాలు ఇచ్చినప్పటికీ.. సద్దాం హుస్సేన్‌తో ఆయన జరిపిన చర్చలే భారతీయులను రప్పించేందుకు దోహదపడ్డాయి.




## బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక మార్చి03

జిల్లా కేంద్రంలోని మొదటి వార్డు జ్యోతి నగర్ కు చెందిన కస్తూరి శ్రీనివాస్ గారి కుమారుడు అకాల మరణం కావడంతో ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుక తిరుపతి గారు కుటుంబాన్ని పరామర్శించి 25 కిలో బియ్యం 5000 రూపాయలు వారికి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మొదటి వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుక తిరుపతి, కాసర్ల సతీష్, గుగ్గిల విజయ్, సంపంగి రాజలింగం, గుండు రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఐల్యాండ్ కంట్రీ బహ్రెయిన్ లో తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్ళిన టూరిస్ట్ల ఆవేదన

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బహ్రెయిన్‌లో చిక్కుకు పోయిన తెలుగు రాష్ట్రాల పర్యాటకులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయం కోసం ఎదురుచూపు, టూరిస్ట్ వీసా పై 4 రోజులపాటు పర్యటించేందుకు బహ్రెయిన్ వెళ్ళిన తెలుగు రాష్ట్రాలకు చెందిన పర్యటకులు, ప్రాణాలు అర చేతుల్లో పెట్టు కొని బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్నాం అంటూ వీడియో, తమను సురక్షితంగా తమ సొంత ప్రాంతాలకు తరలించాలని దేశ ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లకు విజ్ఞప్తి, కనీసం వేసుకోవడానికి మందులు లేవని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని ఆవేదన, ఇండియన్ ఎంబసీ, బహ్రెయిన్ ఎంబసీ వద్ద ఎలాంటి సహాయ సహకారాలు లేవని ఆవేదన.



# విరోష్ దంపతుల రిసెప్షన్



మార్చ్ 3 తెలంగాణ పత్రిక

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతి భద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## పెద్ది సినిమా రన్‌టైమ్ పై ఊహాగానాలు




మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ప్రస్తుతం టాలీవుడ్‌లో భారీ నిడివి గల సినిమాల ట్రెండ్ నడుస్తోంది. కంటెంట్ బలంగా ఉంటే మూడు గంటలకు పైగా రన్ టైం ఉన్నా ప్రేక్షకులు ఆదరిస్తారని రీసెంట్‌గా 'పుష్ప 2' నిరూపించింది. ఈ క్రమంలోనే సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా కూడా 3 గంటల కంటే ఎక్కువ నిడివితో ఉండబోతోందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. సినిమా రఫ్ కట్ ఏకంగా 4 గంటలకు పైగా వచ్చిందని, ఎడిటింగ్ తర్వాత కూడా అది 3 గంటల పైనే ఉంటుందని ప్రచారం జరిగింది.అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిత్ర వర్గాలు కొట్టిపారేశాయి. సినిమా నిడివి గురించి వస్తున్నవన్నీ ఊహాగానాలేనని, అభిమానులు వీటిని నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. షూటింగ్ దశలో ఉన్న సినిమా రన్ టైం గురించి ఇప్పుడే మాట్లాడటం సరికాదని, దర్శకుడు బుచ్చిబాబు ఒక పక్కా ప్లానింగ్‌తో సినిమాను రూపొందిస్తున్నారని తెలిపారు. ఒక ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆడియన్స్‌కు బోర్ కొట్టకుండా సరైన నిడివితోనే వస్తుందని భరోసా ఇచ్చారు. వృద్ధి సినిమాస్ పతాకంపై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై నేషనల్ లెవెల్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. చరణ్ ఒక విభిన్నమైన లుక్‌లో కనిపిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.




# అల్లూ వారింట పెళ్లి బాజాలు ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్

మార్చ్ 3 తెలంగాణ పత్రిక



అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్ట్రీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టొవినో థామస్ హీరోగా తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాసిల్ జోసెఫ్ ఈ వేడుకలో కనిపించడంతో ఇండస్ట్రీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల అల్లు అర్జున్ హీరోగా బాసిల్ జోసెఫ్ ఓ సూపర్ హీరో కథను తెరకెక్కించబోతున్నారన్న వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. 'శక్తిమాన్' పేరుతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధమవుతోందని ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాసిల్ గతంలో స్పష్టం చేశారు. అయినప్పటికీ శిరీష్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలో బన్నీ స్వయంగా బాసిల్‌ను అందరికీ పరిచయం చేయడం మళ్లీ ఆ ప్రాజెక్ట్‌పై ఊహాగానాలకు తెరలేపింది. ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, బన్నీ?బాసిల్ జోసెఫ్ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందన్న వార్తలు వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ రెండు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఒకటి అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో పాన్ వరల్డ్ చిత్రం కాగా, మరొకటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ముఖ్యంగా అట్లీతో చేస్తున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

# లావణ్య త్రిపాఠి..సతీలీలావతి' విడుదల వాయిదా


మార్చ్ 3 తెలంగాణ పత్రిక




మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణేశ్‌, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎలాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసు కోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దుర్గాదేవి పిక్చర్స్ విడుదల చేసిన ప్రకటనలో, 'లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన 'సతీ లీలావతి' చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని భావించాం. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన విడుదల సాధ్యంకాలేదు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఎలాంటి రాజీ లేకుండా, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథను మలిచినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'శివ మనసులో శ్రుతి', 'శంకర' వంటి చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు తాతినేని సత్య ఈసారి పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించనున్నారని తెలుస్తోంది. ఇక లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత విడుదలవుతున్న తొలి చిత్రం కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఆమె కొత్త లుక్, పాత్రలోని వైవిధ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని యూనిట్ నమ్మకంగా చెబుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై హైప్ పెరిగింది. వాయిదా వార్త అభిమానులను కొంత నిరాశకు గురి చేసినప్పటికీ, క్వాలిటీ కోసం తీసుకున్న నిర్ణయమని మేకర్స్ స్పష్టం చేయడంతో సినీ ప్రియులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# థియేటర్లలో ఈ వారం పలు కొత్త సినిమాలు




మార్చ్ 3 తెలంగాణ పత్రిక

ఈ వారం థియేటర్లలో పలు సినిమాలు విడుదలవుతున్నాయి. శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్'. శ్రీ హుసేన్ షా కిరణ్ దర్శకుడు. రెబా మోనికా జాన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. పాటలు, వినోదం లేకుండా సాగే అచ్చమైన క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇకపోతే 'ఈ చిత్రం నవ్విస్తుంది, భయపెడుతుంది. చివరివరకూ ఉత్కంఠభరితంగా సాగుతుంది' అంటున్నారు. కొత్తగా పెళ్లయిన మల్లేష్ అనే యువకుడికి శోభనం రోజు రాత్రి అతడి భార్య ఇచ్చిన షాక్ ఏంటి? దాని నుంచి అతడు ఎలా బయట పడ్డాడు?మల్లేష్‌కు ఊళ్లో ఉన్న పంచాయతీలు ఏంటి? అన్నది వినోదాత్మకంగా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ప్రముఖ నటి వరలక్ష్మి శరత్‌కుమార్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'సరస్వతి' ఈటీవీ విన్ సమర్పిస్తోంది. ప్రియమణి, ప్రకాశ్‌రాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'మహిళా ప్రధానమైన సినిమా అని సందేశం ఇచ్చినట్టుగా ఉండదు ఈ చిత్రం. థ్రిల్లింగ్‌గా సాగుతూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143